SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 187 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 26-09-2026

## కోస్తాంధ్రలో మరో రెండు రోజులు వర్షాలు



- రాష్ట్రంలో భారీ వర్షాలకు కారణమైన తీవ్ర వాయుగుండం క్రమక్రమంగా బలహీనపడుతూ.. అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు.
- ఈ మేరకు కోస్తాంధ్రలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వారు తెలిపారు.

రాష్ట్రంలో భారీ వర్షాలకు కారణమైన తీవ్ర వాయుగుండం క్రమక్రమంగా బలహీనపడుతూ.. అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. మిగతా 2లో

## క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం
# ఏపీని ఎంచుకోవాలి

**అహ్మదాబాద్‌లో రెండో రోజు కూడా నారా లోకేశ్ బిజీబిజీ**

- టోరెంట్, వెల్‌స్పన్, ఆస్ట్రల్.. అహ్మదాబాద్‌లో రెండో రోజు కూడా నారా లోకేశ్ బిజీబిజీ
- అహ్మదాబాద్ పర్యటనలో పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు
- క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏపీని ఎంచుకోవాలని టోరెంట్ గ్రూప్‌కు పిలుపు
- విశాఖలో టైర్ల తయారీ, డేటా సెంటర్ల ఏర్పాటుపై పలు సంస్థలతో కీలక చర్చలు
- కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలని విజ్ఞప్తి
- లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన కంపెనీలు
- క్లీన్ ఎనర్జీలో ఏపీని ఎంచుకోండి: టోరెంట్ గ్రూప్‌తో లోకేశ్
- ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు.
- గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు.



ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో మిగతా 2లో

## 'అక్రమాలపై ప్ర.శ్నిస్తే అర్ధరాత్రి ఇళ్లలో చొరబడతారా?



- తమపై అక్రమ కేసులకు నిరసనగా శనివారం సీపీని కలుస్తాం.. అక్రమ కేసులపై ప్రశ్నిస్తామని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు.
- డీఎస్పీ అక్రమాలపై ప్రశ్నిస్తే పోలీసులు అర్ధరాత్రి ఇళ్లలో చొరబడతారా? అంటూ దుయ్యబట్టారు.

తమపై అక్రమ కేసులకు నిరసనగా శనివారం సీపీని కలుస్తాం.. అక్రమ కేసులపై ప్రశ్నిస్తామని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం మిగతా 2లో

## జ్ఞానేశ్‌కుమార్.. రాజీనామా చెయ్

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల కమిషనర్లే అభ్యంతరం వ్యక్తం చేశారంటూ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో వచ్చిన వార్తాకథనం నేపథ్యంలో.. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల కమిషనర్లే అభ్యంతరం వ్యక్తం చేశారంటూ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో వచ్చిన వార్తాకథనం నేపథ్యంలో.. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై మిగతా 2లో

## దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి

- దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య



స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మిగతా 2లో

## మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు ప్రోత్సహించడమే
# మా ప్రభుత్వ లక్ష్యం



- విజయవాడలో తొలిసారి నేషనల్ సరస్ ప్రదర్శన
- ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- మహిళా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వ్యాఖ్య
- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'నేషనల్ సరస్ ప్రదర్శన' ఏర్పాట్లను రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులతో మిగతా 2లో

## 2033 నాటికి అభివృద్ధి చెందిన
# ఆర్థిక వ్యవస్థ


**2030కల్లా పేదరిక రహిత తెలంగాణ**

- రాష్ట్ర అభివృద్ధికి కొత్త కార్యాచరణ.. టీఎస్‌డీపీఎస్‌కు ప్రత్యేక పీఎంయూ
- జిల్లాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు.. ఏడు గ్రోత్ ల్యాబ్‌లు
- ఉప ముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయాలు
- తెలంగాణను 2030 నాటికి పేదరికంలేని రాష్ట్రంగా.. 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.
- ఈ దిశగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో సమగ్ర, దీర్ఘకాలిక అభివృద్ధి కార్యాచరణను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొంది.
- ఈ అంశంపై గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
- రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను మరింత సమర్థంగా అమలు చేయడం, శాఖల మధ్య సమన్వయం పెంచడం, అభివృద్ధి ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడంపై చర్చించారు.



తెలంగాణను 2030 నాటికి పేదరికంలేని రాష్ట్రంగా.. 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ దిశగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో సమగ్ర, దీర్ఘకాలిక అభివృద్ధి కార్యాచరణను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొంది. ఈ అంశంపై గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను మరింత సమర్థంగా అమలు చేయడం, శాఖల మధ్య సమన్వయం పెంచడం, అభివృద్ధి ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడంపై చర్చించారు. ఏపీ మాజీ సీఎస్, హైదరాబాద్‌కు చెందిన మిగతా 2లో

## ఖైరతాబాద్ బడా గణేశుడికి ఘనమైన వీడ్కోలు



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ మహా గణపయ్య
- గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు.
- హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ – 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు.

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ – 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. లంబోదరుడిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్త జన సంద్రంగా ఆ ప్రాంతంమొత్తం మారింది. మిగతా 2లో

## కాకుమాను హఠాన్మరణానికి
# కూటమి ప్రభుత్వమే కారణం

**రాజశేఖర్‌పై అక్రమ కేసులు. పోలీసుల వేధింపులు**

- పోలీసులను కిరాయి సైన్యంగా మార్చిన చంద్రబాబు ప్రభుత్వం
- డీఎస్పీ నిరసనలో పోలీసుల తోపులాటే రాజశేఖర్ మృతికి కారణం
- హైదరాబాద్‌లో హఠాన్మరణానికి గురైన వైయస్సార్‌సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ పార్థివ దేహానికి ఆయన స్వస్థలమైన ఒంగోలులోని క్లోపేటలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత శ్రీ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ స్టేట్ కో--ఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు, పలువురు పార్టీ నేతలు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



హైదరాబాద్‌లో హఠాన్మరణానికి గురైన వైయస్సార్‌సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ పార్థివ దేహానికి ఆయన స్వస్థలమైన ఒంగోలులోని క్లోపేటలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత శ్రీ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ మిగతా 2లో

## మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి



- రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు
- పాం ఆయిల్ ఫ్యాక్టరీకి నీళ్లు లేక ఇబ్బందులు
- ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నందున మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు.

హైదరాబాద్ : ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నందున మోటార్లు నడిపి మిగతా 2లో

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు..
# 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

**విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్**

- రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల
- ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడి
- ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.




ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, రైతులకు ఇబ్బందులు లేకుండా మిగతా 2లో

## జ్ఞానేశ్‌కుమార్.. రాజీనామా చెయ్

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారు దేశంలో ఓట్ల వ్యవస్థను నాశనం చేశారని ఆరోపించారు. వారిని దేశద్రోహులుగా అభివర్ణించారు. ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాహుల్.. సీఈసీ జ్ఞానేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అప్రూవర్‌గా మారిపోవాలని సీఈసీకి సూచించారు. ఆయన చేసింది దేశ వ్యతిరేక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికలూ రిగ్ అవుతున్నాయని.. 2024 సార్వత్రిక ఎన్నికలు పూర్తిగా బూటకమని మండిపడ్డారు. దేశానికి చేసిన నష్టానికిగాను మోదీ, షాలపై దర్యాప్తు జరుగుతుందని.. ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే తాము మౌనంగా చూస్తూ కూర్చోలేమని, బాధ్యులను శిక్షిస్తామని హెచ్చరించారు. దేశ ప్రజాస్వామిక వ్యవస్థలు నాశనం చేసే వ్యక్తులు దేశద్రోహులేనని దుయ్యబట్టారు. "గుర్తు పెట్టుకోండి. దేశ ద్రోహులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో రాహుల్.. 'కుట్రదారులు', 'పాపులు' అనే పేర్లతో కొందరి ఫొటోలను తెరపై ప్రదర్శించారు. కుట్రదారులు అనే శీర్షిక కింద మోదీ, అమిత్ షా, గౌతమ్ అదానీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్, ప్రధాని పీఎస్ పీకే మిశ్రా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చిత్రాలను ఉంచారు. వారు చెప్పినట్లుగా ఆడుతున్నారని అర్థం వచ్చేలా.. 'పాపులు (పాప్స్)' అనే శీర్షిక కింద కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, విద్యాశాఖ మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రముఖ పాత్రికేయుడు అర్నబ్ గోస్వామి, యోగా గురు రాందేవ్ బాబా తదితరుల ఫొటోలను ప్రదర్శించారు. బీజేపీ మరో 30 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్ షా, 'ఈసారి 400 సీట్లు' అని మోదీ అంటున్న వీడియోలను కూడా చూపిన రాహుల్.. ప్రజాస్వామిక వాతావరణంలో పనిచేసే ఏ రాజకీయ నాయకుడూ అలాంటి వ్యాఖ్యలు చేయరని విమర్శించారు. భారతదేశంలో.. ప్రజా వ్యతిరేకత అనే సహజమైన ప్రజాచైతన్యం ఉంటుందని, అది ఎవరినీ వదిలిపెట్టదని గుర్తుచేశారు. తానొక రాజకీయ కుటుంబం నుంచి వచ్చానని, ప్రభుత్వ పాలనపై ప్రజా వ్యతిరేకత ఎలా ఉంటుందో తనకు తెలుసునని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్ యుద్ధంలో గెలిచిన తర్వాత కూడా ఇందిరాగాంధీ ఒకటిరెండేళ్లలోనే పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత ఎదుర్కొన్నారని ఆయన ఉదహరించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నాయని.. కానీ నరేంద్రమోదీ, అమిత్ షా మాత్రం ప్రజావ్యతిరేకతను ఎందుకు ఎదుర్కొనడం లేదనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు మనందరికీ తెలుసని వ్యంగ్యంగా అన్నారు. "ప్రజా వ్యతిరేకత పూర్తిగా కనిపించకపోవడమా? ఇది సద్దాంహుస్సేన్ పాలనలోని ఇరాక్‌లో, ఉత్తర కొరియా వంటి చోట్ల మాత్రమే జరుగుతుంది" అని వ్యాఖ్యానించారు.

## దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి

మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రఖ్యాత చింతనాపరుడైన ఆయన సమాజం పునర్నిర్మించాలనే అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తుచేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్టు తెలిపారు.పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

## మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు ప్రోత్సహించడమే మా ప్రభుత్వ లక్ష్యం

కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడమే ధ్యేయంగా నేషనల్ సరస్ మేళాను ఢిల్లీ నుంచి విజయవాడకు తీసుకువచ్చామని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే మహిళా పారిశ్రామికవేత్తల కోసం 350కి పైగా స్టాళ్లను సిద్ధం చేస్తున్నామని, ఇందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే సుమారు 250 స్టాళ్లు ఉండబోతున్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల విజయగాథలు, అనుభవాలను పంచుకునేలా ఈ మేళాను ఒక ప్రత్యేక 'లెర్నింగ్ సెంటర్'గా మలుస్తున్నామని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు తయారు చేసే నాణ్యమైన ఉత్పత్తులకు గుర్తింపు కల్పించేందుకు 'స్వయం ఏపీ' అనే ప్రతిష్ఠాత్మక బ్రాండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. దీని ద్వారా బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ అంశాల్లో మహిళలకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. దసరా ఉత్సవాల వేళ విజయవాడకు ఈ ఈవెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, సందర్శకుల సౌకర్యాలు, భద్రత మరియు పార్కింగ్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. మహిళల ఉత్పత్తులకు ఆర్థిక సహకారం, మార్కెట్ లింకేజీ కల్పించడంపై దృష్టిసారించామని వెల్లడించారు. విజయవాడలో తొలిసారిగా నేషనల్ సరస్ ఈవెంట్ జరుగుతోందని.. ఈ కార్యక్రమం నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ ఏర్పాట్లను పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈరోజు (శుక్రవారం) పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు.ఢిల్లీ నుంచి విజయవాడకు నేషనల్ సరస్ ఈవెంట్ తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని పెమ్మసాని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్, మార్కెట్ యాక్సెస్ కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు. ఇంటి వద్ద ఉత్పత్తులు తయారు చేస్తున్న మహిళలకు సరస్ ద్వారా మంచి మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 350 స్టాల్స్ ఈ ఈవెంట్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 250 స్టాల్స్‌తో మహిళా పారిశ్రామికవేత్తలను భాగస్వామ్యం చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఖైరతాబాద్ బడా గణేశుడికి ఘనమైన వీడ్కోలు

సెక్రటేరియట్ సౌత్ ఈస్ట్ మార్గంలో భక్తులు కిక్కిరిసి పోయారు.కాగా, అప్పర్ ట్యాంక్ బండ్‌పై అత్యంత కోలాహలంగా వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి. జంట నగరాల నుంచి భారీగా విగ్రహాలు తరలివస్తున్నాయి. 12 క్రేన్ల ద్వారా నిమజ్జనం ప్రక్రియ కొనసాగుతోంది. భద్రతకోసం పోలీస్ కంట్రోల్ రూం ద్వారా 58 సీసీటీవీ కెమెరాలతో పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా అప్పర్ ట్యాంక్ బండ్‌పై భారీగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రతి క్రేన్ వద్ద ఒక ఎస్ఐ, ఐదుగురు పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో రంగంలోకి 25 క్రైమ్ టీమ్స్, 10 షీ టీమ్స్ బృందాలు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 479 విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యాయని పోలీసులు పేర్కొన్నారు.భాగ్యనగరం ఆధ్యాత్మిక సంద్రమైంది.. భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శుక్రవారం ఎటు చూసినా గణనాథుల కోలాహలం.. జయజయ ధ్వానాలతో నగరం పులకించిపోయింది. ఖైరతాబాద్ బడా గణేశుడి విమహానిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తుతో కొలువుదీరిన 'పంచముఖ సంకటహర మహాగణపతి' హుస్సేన్‌సాగర్ గంగమ్మ ఒడికి చేరారు. భక్తుల జయజయధ్వానా మధ్య హుస్సేన్‌సాగర్‌లో ఎన్టీఆర్ మార్గ్ వైపు ఉన్న క్రేన్ నంబర్ 4 వద్ద బడా గణేశుడి నిమజ్జనం విజయవంతంగా పూర్తయింది.

## కోస్తాంధ్రలో మరో రెండు రోజులు వర్షాలు

ఈ మేరకు కోస్తాంధ్రలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వారు తెలిపారు.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం విశాఖ సమీపంలో తీరం దాటడంతో.. రాష్ట్రంలో ఐదు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ఈ తీవ్ర వాయుగుండం క్రమక్రమంగా బలహీనపడుతూ.. వాయవ్య దిశగా పయనిస్తోంది. తీవ్ర వాయుగుండం కాస్త దక్షిణ ఒడిశా, చత్తీస్‌గడ్ ప్రాంతాలకు చేరేసరికి వాయుగుండంగా మారిందని.. రానున్న 12 గంటల్లోగా మరింత బలహీనపడి అల్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ తెలిపింది.ఈ మేరకు కోస్తాంధ్ర ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది

## 'అక్రమాలపై ప్రశ్నిస్తే అర్ధరాత్రి ఇళ్లలో చొరబడతారా?

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీఎస్సీ అక్రమాలపై ప్రశ్నిస్తే పోలీసులు అర్ధరాత్రి ఇళ్లలో చొరబడతారా? అంటూ దుయ్యబట్టారు. జైల్లో ఉంచటానికి అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. నారా లోకేష్ పెత్తనంలో పోలీసులు వైఖరి ఇలా ఉంది" అంటూ అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు."అసలు ఈ సెక్షన్లు ఎలా పెడతారని కోర్టు ప్రశ్నిస్తే ప్రభుత్వ లాయరు దగ్గర సమాధానం లేదు. వైఎస్సార్‌సీపీ నేతలందరిపై రౌడీముద్ర వేయాలని చూస్తున్నారు. కాదంబరి జత్వానీ కేసులో కూడా పోలీసులు దగ్గరుండి దుర్గగుడికి తీసుకెళ్లారు. ఇప్పుడు దొంగ టీచర్లను కూడా అలాగే దుర్గ గుడికి తీసుకెళ్లి దర్శనం చేయించారు. అప్పుడు జత్వానీనీ, ఇప్పుడు దొంగ టీచర్లను కాక పడుతున్నారు. కానీ ఈ కేసులు ఏవీ నిలబడవు" అని అంబటి వ్యాఖ్యానించారు."కాకుమాను రాజశేఖర్ మృతికి పోలీసుల వైఖరే కారణం. శాప్ ఎదుట ధర్నాలో పాల్గొన్న రాజశేఖర్‌పై పోలీసులు దాడి చేశారు. రౌడీషీట్లు ఇష్టానుసారం ఓపెన్ చేయటం సిగ్గుచేటు. ఈడీ కేసులకు భయపడను. ఈడీ విచారణకు పూర్తిగా సహకరిస్తాను. ఎల్లోమీడియాలో ఊహా కథనాలు రాస్తున్నారు" అని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

## 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ

గ్రోత్ ఫౌండేషన్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) వైస్ చైర్మన్ ఎస్.పి. టక్కర్, ఆర్థిక, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం (టీఎస్‌డీపీఎస్)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించడం, శాఖల మధ్య సమన్వయం, పనుల అమలు, పురోగతిని పర్యవేక్షించడం వంటి బాధ్యతలను ఈ విభాగం చూస్తుంది. 2030 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయనున్నారు. పేద కుటుంబాలను గుర్తించి వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలను అందించడంతోపాటు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టనున్నారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాలు ఎంత వరకు ఫలితాలు ఇస్తున్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను పెంచే మార్గాలను గుర్తించనున్నారు. అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందేలా సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి పెట్టనున్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను జిల్లాల స్థాయిలో సాధించేలా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించనున్నారు. ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలు, వాటిని సాధించే గడువు, కేటాయించే నిధులు, సాధించిన ఫలితాలను చూపించే విధానం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. జిల్లాల అభివృద్ధి పురోగతిని డ్యాష్‌బోర్డుల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోనున్నారు.

ఏడు రంగాల్లో గ్రోత్ ల్యాబ్‌లు

అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టేందుకు ఏడు రంగాలకు సంబంధించి గ్రోత్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతులు--రవాణా, ఆరోగ్యం, పర్యాటకం, పశు సంపద--ఆక్వా కల్చర్, పట్టణీకరణ, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ అంశాలపై ఇవి పనిచేయనున్నాయి. ప్రభుత్వ శాఖలతోపాటు పరిశ్రమలు, విద్యాసంస్థలు, నిపుణులు, అభివృద్ధి సంస్థలను ఈ వేదికల్లో భాగస్వాములను చేయనున్నారు. ఆయా రంగాల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించడం, కొత్త అవకాశాలను గుర్తించడం, వాటిని కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికలుగా మార్చడం గ్రోత్ ల్యాబ్‌ల ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిపుణులు, కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. వ్యూహాత్మక ప్రణాళిక, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక సహకారం, సామర్థ్య నిర్మాణం, పర్యవేక్షణ తదితర అంశాల్లో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ)తో భాగస్వామ్యం చేసుకోవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం--జీఎఫ్ఎస్‌టీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకునే అంశాన్ని పరిశీలించనుంది. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలను పథకాల అమలుకే పరిమితం చేయకుండా లక్ష్యాలు, గడువులు, ఫలితాల ఆధారంగా పర్యవేక్షించే విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఆర్థిక ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణను పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడానికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ?గురువారం ప్రజాభవన్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖల ఉన్నతాధికారులతోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి సమీక్షించారు. పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా పర్యాటక శాఖకు చెందిన ఆస్తులను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. భవనాలున్న ఆస్తులు, ఖాళీ స్థలాలు, పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హిల్ టూరిజం తదితర విభాగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అధికారులకు భట్టి సూచించారు.

## క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏపీని ఎంచుకోవాలి

చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేసి, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. లోకేశ్ ప్రతిపాదనల పై కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఫార్మా, పవర్ రంగాల్లో అగ్రగామిగా ఉన్న టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, ఇతర డైరక్టర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ, ఇంటర్మీడియట్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని కోరారు. ముఖ్యంగా, పునరుత్పాదక ఇంధన రంగంలో టోరెంట్ గ్రూప్ ప్రణాళికలను ప్రస్తావిస్తూ.. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఏపీ అనువైనదని తెలిపారు. పంప్డ్-స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీర్ మెహతా స్పందిస్తూ.. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే తమ లక్ష్యమని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పక పరిశీలిస్తామని చెప్పారు.

కాకినాడలో ఇండస్ట్రియల్ పార్క్: వెల్‌స్పన్ గ్రూప్‌కు ప్రతిపాదన

టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాల రంగంలో ప్రసిద్ధిగాంచిన వెల్‌స్పన్ వరల్డ్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. గతంలో దావోస్‌లో సీఎం చంద్రబాబుతో జరిగిన చర్చల పురోగతిని సమీక్షించారు. విశాఖపట్నంలో వెల్‌స్పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, పైపుల తయారీ, గ్రీన్ అమ్మోనియా యూనిట్లతో కూడిన ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నితిన్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కర్నూలు, కడపలో తమ సంస్థ 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్వహిస్తోందని, తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

నెల్లూరులో ఆయిల్ రిఫైనరీలు: గోకుల్ ఆగ్రోతో చర్చలు

వంట నూనెల తయారీలో పేరొందిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఇప్పటికే ఉన్న ప్లాంట్‌కు అదనంగా పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై కనుభాయ్ ఠక్కర్ స్పందిస్తూ.. కృష్ణపట్నంలో తమ ప్లాంట్ 2024 నుంచి ఉత్పత్తి ప్రారంభించిందని, దక్షిణాది మార్కెట్ల కోసం విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విశాఖలో టైర్ల తయారీ యూనిట్: చిరిపాల్ గ్రూప్‌కు ఆహ్వానం

టెక్స్‌టైల్స్, కెమికల్స్ రంగాల్లోని చిరిపాల్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ బ్రిజ్ మోహన్ చిరిపాల్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖపట్నం కనెక్టివిటీ, మౌలిక వసతులను వివరిస్తూ.. అక్కడ గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై బ్రిజ్ మోహన్ చిరిపాల్ స్పందిస్తూ.. ప్రస్తుతం తమకు పలు రాష్ట్రాల్లో తయారీ యూనిట్లు ఉన్నాయని, టైర్ల తయారీకి సంబంధించి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని అన్నారు.

డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి: ఎస్టీ టెలీమీడియాతో లోకేశ్

డేటా సెంటర్ల దిగ్గజం ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. దీనిపై గౌతమ్ జెనా స్పందిస్తూ.. తమ సంస్థ కార్యకలాపాలను వివరించి, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు.

విశాఖలో ప్రీ ఫ్యాబ్ కేంద్రం: ఈప్యాక్ గ్రూప్‌తో భేటీ

ప్రీ ఫ్యాబ్ నిర్మాణ రంగంలో పేరొందిన ఈప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో లోకేశ్ సమావేశమయ్యారు. డేటా సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రీ ఫ్యాబ్ నిర్మాణ కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కోరారు. భజరంగ్ బోత్రా మాట్లాడుతూ.. ఇప్పటికే శ్రీసిటీలో తమకు తయారీ యూనిట్లు ఉన్నాయని, విశాఖ ప్రతిపాదనను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

పైపుల తయారీ కేంద్రం ఏర్పాటు చేయండి: ఆస్ట్రల్ పైప్స్‌తో సమావేశం

పైపుల తయారీలో అగ్రగామిగా ఉన్న ఆస్ట్రల్ పైప్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అల్కేష్ పంచల్‌తో మంత్రి లోకేష్ చర్చలు జరిపారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, కాకినాడ లేదా అనకాపల్లిలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అల్కేష్ పంచల్ స్పందిస్తూ.. తమకు దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్ ఉందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.సీఎం చంద్రబాబు, మంత్రులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. తాజాగా వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు, రేపు కూడా వర్షాలు కురవనున్నాయనే అంచనా ఉందని.. వివిధ జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలతో ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే క్షేత్రస్థాయికి వెళ్లి చక్కదిద్దాలని సూచించారు.

## కాకుమాను హఠాన్మరణానికి కూటమి ప్రభుత్వమే కారణం

స్టేట్ కో--ఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు, పలువురు పార్టీ నేతలు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు, ఆయన పార్టీకి చేసిన సేవలు స్మరించుకున్నారు. కాకుమాను రాజశేఖర్ మరణం పార్టీకి తీరని లోటని వారు గుర్తు చేశారు.డీఎస్సీలో అక్రమాలపై విజయవాడ శాప్ కార్యాలయం వద్ద నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పోలీసులు చేసిన దాడి, వారి తోపులాటల వల్ల రాజశేఖర్ రెండు మూడు సార్లు కింద పడిపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యారని, ఆ దుర్ఘటనే ఆయన మరణానికి ప్రధాన కారణమని పార్టీ నాయకులు, కాకుమాను కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన చంద్రబాబు ప్రభుత్వ దుర్మార్గానికి, కిరాయి సైన్యంలా మారిన పోలీస్ యంత్రాంగ అరాచకాలకు నిదర్శనమని వారు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా శ్రీ వైవీ సుబ్బారెడ్డి ఏమన్నారంటే..:ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేసిన యోధుడు కాకుమాను రాజశేఖర్. ఆయన కుటుంబానికి వైయస్సార్సీపీ పూర్తి అండగా ఉంటుంది. ఒంగోలు పట్టణంలో కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి కాంగ్రెస్, ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగిన కాకుమాను రాజశేఖర్ నిరంతరం ప్రజా సమస్యలపైనే పోరాడారు. ఇటీవల కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. డీఎస్సీలో అక్రమాలపై ఈనెల 22న విజయవాడ, శాప్ ఆఫీస్ వద్ద నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాజశేఖర్‌పై పోలీసులు నెట్టివేతలు, తోపులాటకు దిగడంతో ఆయన రెండు సార్లు కిందపడి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఒంగోలు చేరుకున్న తర్వాత కూడా పోలీసులు అక్రమ కేసులు బనాయించారన్న వార్తలతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యారు, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లిన కొద్ది నిమిషాల్లోనే తుదిశ్వాస విడిచారు. కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న ఒత్తిళ్లు, నమోదు చేస్తున్న అక్రమ కేసుల వల్లే ఒక సీనియర్ నేత ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది.చంద్రబాబు ప్రభుత్వ దుర్మార్గ పాలనను ప్రజలే గమనించాలి. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిత్యం చురుగ్గా పనిచేస్తూ, ప్రచార కమిటీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన నిజమైన సహచరుడిని (ట్రూ కామ్రేడ్) కోల్పోవడం పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన ఘోరమైన అక్రమాలపై యువత పక్షాన నిలబడి శాప్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే, తప్పును సరిదిద్దుకోవాల్సిన కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని దాడి చేయించింది. ఆ తొక్కిసలాట, పోలీసుల లాఠీఛార్జ్ సమయంలో రాజశేఖర్ పలుమార్లు కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. అనంతరం అర్ధరాత్రిళ్లు ఇళ్లపై పడి టెర్రరిస్టుల మాదిరిగా వేధించడంతో విపరీతమైన ఆందోళనకు గురై ఆస్పత్రి పాలైనట్లు తెలుస్తోంది. అధికారం ఉందని పోలీసు వ్యవస్థను కిరాయి సైన్యంలా వాడుకుంటూ చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా దాడులు ప్రభుత్వ హత్యల కిందకే వస్తాయి. అందుకే ఈ వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం, వారి గూండాయిజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం.డేటా సెంటర్ల వల్ల పర్యావరణంపై తీవ్ర భారం పడుతుందన్న ఆందోళనలకు స్పందిస్తూ, డేటా సెంటర్ల వృద్ధి పర్యావరణపరంగా సుస్థిరంగా ఉండేలా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ సమగ్ర విధానాన్ని అనుసరిస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు.. 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లుల సామర్థ్యం, చెల్లింపుల ప్రక్రియ వంటి అంశాల్లో పౌరసరఫరాల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు.వైసీపీ రాజ్యాంగబద్ధమైన నిరసనలను పక్కనపెట్టి, రాజకీయ లబ్ధి కోసం అరాచక శక్తులను, రౌడీషీటర్లను రంగంలోకి దించుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. తెనాలి జనసేన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన సమాజంలో భయాందోళనలు సృష్టించేలా వైసీపీ నేతలు వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. అలాగే గతంలో కొవిడ్ సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద నిలబెట్టిన విషయాన్ని నాదెండ్ల గుర్తు చేశారు. జగన్‌కి డీఎస్సీ, ఏపీపీఎస్సీల మధ్య తేడా కూడా తెలియదని విమర్శించారు. నిజాయితీ ఉంటే ప్రతిపక్షం అసెంబ్లీకి వచ్చి ఆధారాలతో ప్రజా సమస్యలపై చర్చించాలని మంత్రి నాదెండ్ల సవాల్ విసిరారు.మరోవైపు గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం, రసీదులు లేని అక్రమ లావాదేవీలపై ప్రస్తుతం ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు విచారణ వేగవంతం చేశాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ అసలు నిజాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఇటువంటి అనుమానాస్పద, అలజడి కలిగించే కార్యక్రమాలకు ఒడిగడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలుగా బాధ్యతాయుతంగా శాసనసభ వేదికనే చర్చలకు వినియోగించుకోవాలని మంత్రి నాదెండ్ల సూచించారు .వాటిని ఎదుర్కొనేందుకు అన్నిరకాలుగా సిద్ధం కావాలన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు . ప్రజా పోరాటాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యూహం తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో నేతలు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అయోధ్య రామిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు సహా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బలమైన అభ్యర్థులను గుర్తించాలి. అభ్యర్థుల ఎంపికలో మనం తీసుకునే నిర్ణయాలు రేపు వచ్చే ఎన్నికల్లో ఉపయోగపడాలి. పార్టీలో అందరితో మాట్లాడి అందరి అభిప్రాయాలు తీసుకోండి. పలు దఫాలుగా వారితో చర్చించి అభ్యర్థుల జాబితాను తయారు చేయండి. పార్టీని ఒక్కతాటిపైకి తీసుకు వచ్చి ఎన్నికల్లో ముందుకు నడపాలి. స్థానిక నాయకత్వాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బలోపేతం చేయాలి.

## మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి

రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు.ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాల ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించి, 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారని వెల్లడించారు.గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంద న్నారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే, మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారని విమర్శించారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయని, మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉందన్నారు. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుందని సూచించారు.కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయని, ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుందని తెలిపారు. ?మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని, ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయని వివరించారు.

# రూ.2.66 కోట్లతో గుమ్మకొండ--కర్లకుంట రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, సెప్టెంబర్ 25,(సీమ కిరణం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. డోన్ మండలంలోని గుమ్మకొండ గ్రామంలో రూ.2.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుమ్మకొండ--కర్లకుంట రహదారి అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన ఘనంగా భూమిపూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, గుమ్మకొండ--కర్లకుంట మధ్య రహదారి అభివృద్ధి పూర్తయితే స్థానిక గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు.రహదారి నిర్మాణ పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా పనులు చేపట్టాలని సూచించారు. తమ ప్రాంత రహదారి ఇబ్బందులను గుర్తించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దశరథ రామిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బొంకూరు రవికుమార్, మాజీ ఎంపీపీ టి. శేషఫణి గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలోవార్డులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ




**డోన్ టౌన్, సెప్టెంబర్ 25,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణం స్థానిక సమస్యల తెలుసుకోవడమే కాకుండా, వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఈరోజు శుక్రవారం తారక రామ్ నగర్ మరియు సుజాతమ్మ నగర్ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా వార్డులో జరుగుతున్న మరియు నూతనంగా మంజూరైన పలు అభివృద్ధి పనుల వివరాలను ఆమె ప్రజలకు వివరించారు.వార్డుకు కొత్తగా మంజూరైన సి.సి. రోడ్ల నిర్మాణ పనుల గురించి తెలిపారు.అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులను వివరించారు. మురుగునీటి పారుదల సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు చేపడుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రస్తావించారు. అనంతరం ఆమె వార్డు ప్రజలతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నివేదించిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## డోన్‌లో డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమం




**డోన్ టౌన్ సెప్టెంబర్ 25,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు తెలిపారు. ప్రజలు జ్వరంతో బాధపడితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే పిల్లలకు అవసరమైన టీకాలు, హెచ్ బి-12 పాయింట్లు, పూర్తి వ్యాక్సినేషన్ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించినట్లు తెలిపారు. డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ హరి కిషన్, బిజెపి నాయకులు రమణ ఐసిడి ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 1లోపు కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సిలిండర్ల సరఫరా బంద్..! అసలు క్లారిటీ ఇదే.. జాగ్రత్త పడండి..

డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఉపయోగించేవారికి బిగ్ అలర్ట్. గ్యాస్ ఈకేవైసీకి అక్టోబర్ 1 వరకు మాత్రమే సమయం ఉంది. పూర్తిచేయనివారు ఆ తర్వాత గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. దీంతో వినియోగదారులు వెంటనే గ్యాస్ ఈకేవైసీ పూర్తి చేయడం మంచిది. ఇంట్లో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నవారికి బిగ్ అలర్ట్. గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారు ఆధార్ ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు అక్టోబర్ 1 వరకు మాత్రమే గడువు ఉంది. అప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్యాస్ సబ్సిడీ కట్ అయ్యే అవకాశముంది. అలాగే గ్యాస్ బుకింగ్‌లో కూడా సమస్యలు ఎదుర్కొనే అవకాశముంది. గ్యాస్ ఈకేవైసీని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉండదని, సిలిండర్ల సరఫరా కూడా ఆగిపోతుందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు క్లారిటీ ఇచ్చాయి.

**గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందా..?**

ఈకేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టతిచ్చాయి. పెట్రోలియం మంత్రిత్వశాఖ నుంచి అలాంటి ఆదేశాలు ఏమీ రాలేదని చెబుతున్నాయి. ఆధార్ కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీ నిలిచిపోతుందని అంటున్నాయి. ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే రూ.300 సబ్సిడీ నిలిచిపోతుందని హెచ్చరిస్తున్నాయి. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు కేంద్రం ఈకేవైసీని తీసుకొచ్చింది. ఒకే వ్యక్తి రెండు కనెక్షన్లను ఉపయోగిస్తుండటం, మరణించినవారి పేర్లపై సబ్సిడీని పొందుతుండటం వంటి వాటిని అరికట్టేందుకు ఈ ప్రక్రియను తప్పనిసరి చేసింది. డొమెస్టిక్ వినియోగదారులే కాకుండా సాధారణ నాన్ సబ్సిడీ సిలిండర్లు వాడేవారు కూడా కేవైసీ పూర్తి చేయాలి. ఇక కమర్షియల్ సిలిండర్లు వాడేవారికి ఆధార్ ఈకేవైసీ అవసరం లేదు. అయితే గృహ సిలిండర్ల వినియోగదారులు గ్యాస్ కేవైసీ పూర్తి చేయడానికి గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు.

# డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వార్తలు అవాస్తవం...

**సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు**

**ఫోన్ నంబర్ లింక్ చేయకున్నా లైసెన్స్ రద్దు కాదు**

**కర్నూలు జిల్లా రవాణా శాఖ అధికారి ఎల్. భరత్ చవాన్**




**కర్నూలు ప్రతినిధి , సెప్టెంబర్ 25, (సీమకిరణం న్యూస్):** డ్రైవింగ్ లైసెన్స్‌కు మొబైల్ నంబర్ లింక్ చేయకపోతే లైసెన్స్ రద్దవుతుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని కర్నూలు జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) ఎల్. భరత్ చవాన్ స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఆర్టీవో అధికారిక ఇన్‌స్టాగ్రామ్ (తీశీబిఎబతీఅశీశ్రీ) ఖాతా ద్వారా ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. గత కొద్ది రోజులుగా సెప్టెంబర్ 25వ తేదీ లోపు డ్రైవింగ్ లైసెన్స్‌కు మొబైల్ నంబర్ అప్‌డేట్ చేసుకోకపోతే లైసెన్స్ సస్పెండ్ అవుతుందంటూ వాట్సాప్, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ వదంతులను చూసి ఆందోళన చెందిన వాహనదారులు ఆర్టీవో కార్యాలయానికి క్యూ కడుతున్నారు. దీనిపై స్పందించిన ఆర్టీవో.. రవాణా శాఖ నుంచి అలాంటి ఆదేశాలు ఏమీ రాలేదని, ఆ వార్తలను అసలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

**ఆర్టీవో ఆఫీస్‌కు రానవసరం లేదు.. ఆన్‌లైన్‌లోనే చేసుకోవచ్చు!**

కేవలం మొబైల్ నంబర్ అప్‌డేట్ కోసం ఎవరూ ఆర్టీవో ఆఫీస్ చుట్టూ తిరగాల్సిన పనిలేదని, ఆన్‌లైన్ ద్వారా తమ మొబైల్ నుంచే సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. కేంద్ర రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్ జ్ఞుఖతీఅఙ్ఞుష్ఠుఅ.స్త్రశీఙ.ఱఅ లోని 'సారథి' పోర్టల్‌లోకి వెళ్లి, డ్రైవింగ్ లైసెన్స్ నంబర్, పుట్టిన తేదీ నమోదు చేయడం ద్వారా కేవలం నిమిషాల వ్యవధిలో ఫోన్ నంబర్ అప్‌డేట్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ సర్వర్ బిజీగా ఉంటే మరుసటి రోజు ప్రయత్నించాలని సూచించారు.

**ఫోన్ నంబర్ లింక్ వల్ల ప్రయోజనాలు ఇవే..**

లైసెన్స్‌కు మొబైల్ నంబర్ లింక్ చేయడం వల్ల భవిష్యత్తులో ఆన్‌లైన్ సేవలు పొందడం చాలా సులభం అవుతుందని ఆర్టీవో భరత్ చవాన్ తెలిపారు. అడ్రస్ మార్పు, లైసెన్స్ రెన్యూవల్, కొత్త వాహన తరగతిని జత చేసుకోవడం వంటి సేవలను నేరుగా ఆన్‌లైన్ ద్వారానే వేగంగా పొందవచ్చని ఆయన వివరించారు. ప్రజలు అనవసర వదంతులు నమ్మి దళారుల చేతిలో మోసపోవద్దని వాహనదారులకు ఆయన సూచించారు.

# జియో ఐపీఓలో రెండుసార్లు దరఖాస్తు చేసుకోవచ్చా? వైరల్ అవుతున్న 'ట్రిక్'..




జియో ఐపీఓకు రెండుసార్లు దరఖాస్తు చేసుకోవచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ మేరకు సోషల్ మీడియలో ఒక ట్రిక్ వైరల్ అవుతోంది. ఒకే డీమ్యాట్ అకౌంట్ నుంచి రెండుసార్లు అప్లై చేసుకోవచ్చని చెబుతున్నారు. అయితే ఇది సెబీ నిబంధనలపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. జియో ఐపీఓకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఒకే డీమ్యాట్ అకౌంట్ నుంచి జియో ఐపీఓకు రెండుసార్లు అప్లై చేసుకోవచ్చని వార్త చక్కర్లు కొడుతోంది. డీమ్యాట్ అకౌంట్ ద్వారా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను కొనుగోలు చేస్తే వాటాదారుల రిజర్వేషన్ కింద జియో ఐపీఓకు కూడా అప్లై చేసుకోవచ్చనే ప్రచారం నడుస్తోంది రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో షేర్లు కలిగి ఉన్న ఇన్వెస్టర్లకు జియో ఐపీఓలో షేర్‌హోల్డర్ రిజర్వేషన్ కేటగిరీ కింద అప్లై చేసుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇక సాధారణ రిటైల్ ఇన్వెస్టర్ కేటగిరీలో కూడా మరోసారి జియో ఐపీఓకు దరఖాస్తు చేసుకోవచ్చనే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. గతంలో కోల్ ఇండియా, హీరో మోటోకార్ప్, ఎన్ఎల్‌సీ ఐపీఓల సమయంలో కూడా ఇలాంటి టెక్నిక్‌ను ఇన్వెస్టర్లు ఉపయోగించినట్లు ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై అనేక చర్చలు జరుగుతున్నాయి. ఒకే డీమ్యాట్ ఖాతా లేదా ఒకే పాన్ నుంచి రెండు వేర్వేరు కేటగిరీల్లో దరఖాస్తు చేసుకోవచ్చా.. లేదా అనే దానిపై చర్చ జరుగుతోంది. ఇది ఐపీఓ అధికారిక నిబంధనలు, ూజుదీ× మార్గదర్శకాలు, ఐపీఓ తుది ఆఫర్ డాక్యుమెంట్‌పై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. జియో ఐపీఓకు దరఖాస్తు చేసే ముందు అధికారిక ఐపీఓ డాక్యుమెంట్లలో వాటాదారుల రిజర్వేషన్, అర్హత తేదీ, దరఖాస్తు పరిమితులు. పాన్ కార్డు, డీమ్యాట్ ఖాతాకు వర్తించే నిబంధనలను ఇన్వెస్టర్లు పరిశీలించాలని నిపుణులు చెబుతున్నారు. దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా జియో రికార్డ్ సృష్టించనుంది. 3.8 బిలియన్ డాలర్ల నిధులను ఐపీఓ ద్వారా సేకరించాలని రిలయన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. సెబీ నుంచి ఐపీఓకు ఇప్పటికే అనుమతి కూడా లభించింది. ఆగస్ట్ 298వ తేదీన అనుమతి లభించింది. దీని ద్వారా 27 కోట్ల వరకు కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేయాలని రిలయన్స్ భావిస్తోంది.

# సరస్వతి శిశు మందిరంలో ఘనంగా వందేమాతరం సామూహిక గీతాలాపన





**ప్యాపిలి సెప్టెంబర్ 25 (సీమ కిరణం న్యూస్) :** ప్యాపిలిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పార్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు యాడికి పార్థసారథి, కార్యదర్శి బి.సి. విజయ్ కుమార్ చిత్రపటాలకు పూజలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం వందేమాతరం గీతం విశిష్టతను వివరించారు. అధ్యక్ష ప్రసంగంలో బి.సి. విజయ్ కుమార్ బంకించంద్ర చటర్జీ గురించి వివరించారు. ప్రధాన వక్తగా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు నవీన్ గారు వందేమాతరం ఉద్యమం గురించి వివరించారు. పాఠశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవి దయానంద్, సమితి వైస్ ప్రెసిడెంట్ కె.సి. రామాంజనేయులు , ప్రబంధ కమిటీ సభ్యులు తనుషా, శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్కింగ్ స్థలంలోనే వాహనాలు నిలపాలి

**ఎస్ఐ నాగార్జున**



**ప్యాపిలి, సెప్టెంబర్ 25 (సీమ కిరణం న్యూస్):** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్‌పై ఆర్టీసీ డీఎం చలపతి, ప్యాపిలి ఎస్ఐ నాగార్జున ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు, ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను క్రమబద్ధంగా పార్కింగ్ చేయాలని వాహనదారులకు సూచించారు. బస్టాండ్‌లో ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, ఆటోలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలోనే నిలపాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలగడంతో పాటు బస్సుల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుందని వివరించారు. నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో కాకుండా బస్టాండ్‌లో రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా వాహనాలు నిలిపితే ఈ-చలాన్లు విధించడంతో పాటు, అవసరమైతే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. అదేవిధంగా బస్టాండ్ వెలుపల ఉన్న షాపుల యజమానులు, తోపుడు బండ్ల నిర్వాహకులు కూడా ప్రయాణికులు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని సూచించారు.

## మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం






**డోన్ టౌన్, సెప్టెంబర్ 25,(సీమ కిరణం న్యూస్):** నంద్యాల జిల్లాలో 2026--27 సంవత్సరానికి సంబంధించి మద్యం దుకాణాల లైసెన్సుల కోసం అధికారులు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ సీఐ జాఫ్రుల్ల మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో మొత్తం 5 దుకాణాలకు తాజా దరఖాస్తులను ఆహ్వానించారు. ప్రకటన ప్రకారం బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలో ఒకటి, డోన్ రూరల్ పరిధిలో రెండు, బేతంచెర్ల రూరల్ పరిధిలో రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన లైసెన్స్ ఫీజు దుకాణాన్ని బట్టి రూ.60.50 లక్షలు నుంచి రూ.71.50 లక్షల వరకు నిర్ణయించారు. దరఖాస్తు ఫీజుగా రూ.3 లక్షలు, పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజుగా రూ.5 లక్షలు లేదా రూ.7.50 లక్షలు నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. తాజా దరఖాస్తుల ప్రక్రియ అనంతరం నిబంధనల ప్రకారం లైసెన్సుల కేటాయింపు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2026--27 సంవత్సరానికి మద్యం దుకాణాల లైసెన్సుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ జఫ్రూ లగాన్ ఎస్సైలు సోమశేఖర్ మరియు దవ్లత్ పాల్గొడం జరిగింది.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**



**ప్యాపిలి సెప్టెంబర్ 25 (సీమ కిరణం న్యూస్ ):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ వి. రంగా రెడ్డి, డాక్టర్ రాహుల్ గారు కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగా రెడ్డి విద్యార్థినులతో మాట్లాడుతూ కడుపులో నులిపురుగుల వల్ల రక్తహీనత, ఎదుగుదల లోపం ఏర్పడుతుందని, సంవత్సరానికి రెండుసార్లు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్ర వేసుకోవాలని సూచించారు. హ్యాండ్ వాషింగ్, వ్యక్తిగత పరిశుభ్రత, ఆకుకూరలు, కూరగాయలను శుభ్రంగా కడిగి ఉడికించి తినడం, బహిరంగ ప్రదేశాలకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించడం, ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకొని వాడటం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చి నమిలి మింగించారు. 97% లక్ష్యం పూర్తి:లి ప్యాపిలి మండలంలోని 12 సచివాలయాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 9000 మంది పిల్లలకు గాను 8542 మందికి మాత్రలు వేయడం ద్వారా 97% లక్ష్యాన్ని సాధించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈరోజు బడికి రాని విద్యార్థులకు అక్టోబర్ 5న మాప్-అప్ రోజున మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియాంక, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రాఘవేంద్ర గౌడ్, మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త రమాదేవి పాల్గొన్నారు.

# 162 మంది లబ్ధిదారులకు గృహాల మంజూర పత్రాలు పంపిణీ చేసిన కోట్ల





**డోన్ టౌన్, సెప్టెంబర్ 25,(సీమ కిరణం న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హత పొందిన 162మంది లబ్దిదారులకు నూతన గృహాల మంజూరు పత్రాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంజూరైన ఇళ్లను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన నిర్మించుకునేలా అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి , ఫణి రాజ్, హరికిషన్, హౌసింగ్ డిపార్ట్మెంట్ బిజెపి నాయకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ ప్రకంపనలు

# సీఎం రేవంత్‌కు మంచు విష్ణు ప్రత్యేక విజ్ఞప్తి



జస్టిస్ హేమ కమిటీ నివేదిక సినిమా ఇండస్ట్రీలో ప్రకంపనలు రేపుతోంది. ముఖ్యంగా అద్భుతమై కళాత్మకమైన సినిమాలు తీస్తారన్న మలయాళ సినిమా ఇండస్ట్రీ ఈ నివేదికతో భారీ కుదుపునకు లోనైంది. సినిమా ఇండస్ట్రీలో తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపులు, హింస గురించి ఒక్కొక్కరూ ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. దీంతో ఇతర ఇండస్ట్రీల్లోనూ జస్టిస్ హేమ కమిటీ తరహా విచారణ జరగాలని నటీమణులు కోరుతున్నారు. టాలీవుడ్ లోనూ ఇలాంటి కమిటీని ఏర్పాటు చేయాలని సమంతతో పాటు పలువురు నాయికలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మా అధ్యక్షులు మంచు విష్ణు తెలంగాణ ప్రభుత్వానికి ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో పనిచేస్తున్న మహిళల భద్రత, రక్షణను మరింత మెరుగుపరచడం కోసం వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు మంచు విష్ణు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.'మా' అధ్యక్షుడిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీశాఖ మంత్రులకు నాదొక ప్రత్యేక విజ్ఞప్తి. తెలుగు చిత్ర పరిశ్రమలోని మహిళలకు రక్షణ, భద్రత మరింత మెరుగుపడేలా వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఓ కమిషన్ ఏర్పాటు చేయండి. కెమెరా ముందు వెనుక ప్రతి ఒక్కరికీ భద్రతతో కూడిన పరిస్థితులు ఉండాలన్న దానికి మేం చాలా ప్రాధాన్యం ఇస్తున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి 'మా' ఎప్పుడూ కట్టుబడి ఉంది. మహిళ భద్రత, సాధికారితకు ప్రతిరూపంలా నిలిపేందుకు తెలుగు సినిమా ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరి నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నాం' అని ఎక్స్ లో రాసుకొచ్చారు మంచు విష్ణు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. మరి టాలీవుడ్ ఇండస్ట్రీలోని మహిళల భద్రతపై మంచు విష్ణు చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.


## ముందు నువ్వు జాగ్రత్త చంద్రబాబు బాబాయ్!



చంద్రబాబు బాబాయ్.. ఏంటి నువ్వు? ఎప్పుడూ జనాల గురించి ఆలోచించడమే గానీ, నీ ఆరోగ్యం గురించి పట్టించుకోవా? ఐదు రోజుల నుంచి వరద నీళ్ళలోనే, జనం మధ్యలోనే...ఇంటికి కూడా వెళ్ళకుండా తిరుగుతున్నావ్. నీ ఆలోచన ఎప్పుడూ జనం క్షేమం గురించే వుంటుందిలే గానీ, కాస్త నీ గురించి కూడా కాస్త పట్టించుకోవయ్యా బాబూ! ఏంటీ, నువ్వేమన్నా బాలాకుమారుడివి అనుకుంటున్నావా? నీకు అర్థమవుతోందో లేదోగానీ, నువ్వు డైమండ్ జూబిలీకి వచ్చేశావు బాబాయ్!గతంలో కూడా ఇలాగే పనిచేశాను.. ఇప్పుడు కూడా ఇలాగే చేస్తానంటే ఎలాగయ్యా? అప్పట్లో అంటే నీ వయసు 57.. ఇప్పుడేమో 75. నీ వయసునైనా గౌరవించి కాస్త ఈ రకమైన హార్డ్ వర్క్ తగ్గించు బాబాయ్!నువ్విప్పుడు చిన్న పిల్లాడితో సమానం. నిన్ననో, మొన్నో ఓ వీడియోలో చూశా.. నువ్వేంటీ? నీ వయసేంటీ?పాతిక కిలోల బస్తాని లేపి అవతల పెట్టేశావు. నీ వయసుకి ఇలాంటి పనులు చేయడం కరెక్టా చెప్పు? పాతిక కిలోల బస్తాని లేపాలంటే పాతికేళ్ళ వయసున్న కుర్రాళ్ళు కూడా వామ్మో అంటారు.. నువ్వేంటయ్యాబాబు..చిటుక్కుమని లేపేశావ్.. లటుక్కుమని పక్కన పెట్టేశావ్. అయినా ఇలాంటి పనులు చేయాల్సిన అవసరం నీకేంటి బాబాయ్? అసలు నీకు చెప్పడం మా వల్ల కాదు స్వామీ...ఈ వయసులో నిన్ను అపురూపంగా చూసుకోవాలి. జాగ్రత్తగా కాపాడుకోవాలి. నువ్వేమో సీతయ్యకి తాతయ్యలాగా తయారయ్యావ్. ఎవరి మాటా వినడు చంద్రయ్య అన్నట్టుగా ఇలాంటి హార్డ్ వర్క్ చేస్తున్నావ్.అవునుగానీ, ఈరోజు నువ్వు బుడమేరుకి గండి పడిన ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఫంటు ఎక్కావు. అప్పుడు లైఫ్ జాకెట్ వేసుకోవాలని తెలియదా? దానికితోడు కాలు స్లిప్పయితే వాగులో పడిపోయేలా వున్న ఆ రైల్వే ట్రాక్ పక్క నుంచి వెళ్ళడమేంటి? కరెక్ట్.గా అప్పుడే రైలు రావడమేంటి?సమయానికి చూసుకోకపోతే ఏమైపోయేది? యో.. చూసుకోబళ్ళా? నీ పక్క నుంచి రైలు దూసుకువెళ్తున్న వీడియో చూసి మాకు గుండెలు గుబగుబలాడాయి.ఫిలమెంటు రాలిపోయినంత పనైంది. రైలు పక్కన వున్న నువ్వు మాత్రం.. నాకిలాంటివి మామూలే అని సంతూర్ మామ్ లాగా ఎక్స్.ప్రెషన్ ఇచ్చి నిల్చున్నావ్. అంతేలే, అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేల్చినా చాలా లైట్‌గా తీసుకున్న మొండిఘటానివి నువ్వు.అయినా గండి పడిన చోట సిట్యుయేషన్ ఎలా వుందో అధికారులు చెబుతారు కదా... నువ్వెందుకు లింగులింగుమంటూ వెళ్ళావ్? నేను వెళ్ళాల్సిందే.. నేను చూడాల్సిందే అంటావ్..ఇలాంటప్పుడే నిన్ను చూస్తే కోపం వస్తుంది. ముందు నువ్వు సేఫ్‌గా వుండాలి. ఆ తర్వాతే మిగతా విషయాలు! ఇదిగో బాబాయ్..నువ్వు మర్యాదగా మేం చెప్పినట్టు వింటావా? లేక భువనమ్మకి చెప్పి నిన్ను కంట్రోల్ చేయించాలా? ఏదో మా పిచ్చిగానీ, నువ్వు ఆమె మాట కూడా వినేరకం కాదు. చూడు చంద్రబాబు బాబాయ్...నీ జీవితం నువ్వు ఎప్పుడో జీవించేశావ్.. ఇప్పుడు నువ్వు జీవిస్తున్నది నీ జీవితం కాదు.. మా జీవితం! నీ జీవితం ఇప్పుడు మా జీవితం కాబట్టి, నువ్వు నీ ఇష్టమొచ్చినట్టు వుంటానంటే మేం ఒప్పుకోం.మన రాష్ట్రం విభజనతో సగం నాశనం అయింది. ఆ దరిద్రుడు జగన్ మిగతా సగాన్ని కూడా నాశనం చేసి సర్వనాశనం చేసిపారేశాడు. ఇప్పుడు మన రాష్ట్రాన్ని కాపాడేది నువ్వు తప్ప మరెవరూ కాదు.. మాకు నువ్వు తప్ప మరో దిక్కు లేదు.అందువల్ల నువ్వు నీకోసం కాకపోయినా... మాకోసమైనా రిస్కులు చేయకయ్యా మహానుభావా! నువ్వు ఈ రాష్ట్రాన్ని దారిలో పెట్టాలి. ఆ నీచ, నికృష్టుడైన జగన్ బారి నుంచి మమ్మల్ని కాపాడాలి.అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా మార్చాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రం కావాలి.. ఇదంతా చేయడానికి... ఇదంతా చూడటానికి..నువ్వు నిండు నూరేళ్ళ చల్లగా వుండాలి. నీకు దణ్ణం పెడతాం నాయనా.. నీ వయసుకు మించిన సాహసాలు చేయకు.. మాకు టెన్షన్ తెప్పించకు.ఎందుకంటే, నువ్వు మాకు అపూర్వం.. నువ్వు మాకు అపురూపం.. అంతే!

# నిఘా నీడలో మంత్రులు..

# ఢిల్లీలో నేతల కదలికలపైనా సర్వేలెన్స్!



- నేతలు, అధికారుల కదలికలపైనా కన్ను
- ప్రత్యేక విభాగంతో నిరంతర నిఘా
- తనపై ఎవరైనా ఫిర్యాదు చేసినట్టు తెలిస్తే.. ఆస్థాన మీడియాలో వ్యతిరేక కథనాలు

రాష్ట్రంలో ఇప్పుడంతా నిఘా రాజ్యం నడుస్తున్నది. మంత్రులు, కీలక నేతలపై నిరంతర నిఘా కొనసాగుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా కొందరు మంత్రుల కదలికలను తెలుసుకునేందుకు పోలీసు శాఖలోని నిఘా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక దళాన్ని నియమించినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. కీలక పోస్టుల్లో ఉన్న అధికారుల కదలికలనూ నిరంతరం గమనిస్తున్నారని తెలుస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తమ ప్రభుత్వంలో మంత్రులపై, అధికారపార్టీ ఎమ్మెల్యేలపై నిఘానే ఉండదని, ఎల్లడలా స్వేచ్ఛ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యిందని పలువురు కాంగ్రెస్ నేతలు సన్నిహితుల వద్ద వాపోతున్నారు. గడిచిన రెండు నెలలుగా తెరపైకి వచ్చిన వివిధ అంశాల నేపథ్యంలో మంత్రులపై నిఘా మరింత పెరిగిందని చెప్తున్నారు. ఆ మంత్రులు హైదరాబాద్‌లోనో.. వారికి సంబంధించిన నియోజకవర్గంలోనో ఉన్నపుడే కాదు, వాళ్లు ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా ఈ నిఘా కొనసాగుతున్నదని సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొన్నిరోజులు ఎలాంటి నిఘా లేకుండా చూశారు. కానీ, తర్వాత క్రమంగా నిఘా పెరుగుతూ వచ్చింది. మొదట్లో ఒకరిద్దరు మంత్రులపైనే కొన్ని అంశాలను కేంద్రీకరించి నిఘా వర్గాల ద్వారా సమాచారం సేకరించేవారు. ఆ తర్వాత దాన్ని విస్తృతపరిచారు. ఒకరి నుంచి ఇప్పుడు సుమారు ఆరుగురు మంత్రులపై నిఘా గట్టిగానే పెట్టినట్టు తెల్సింది. మంత్రులే కాదు.. పాత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీకి సన్నిహితంగా ఉండే అధికారులపై కూడా సర్వేలెన్స్ కొనసాగుతున్నదని సమాచారం.

### 'ఫేస్ టైంలో మాట్లాడుకుందాం'

కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏమైనా మాట్లాడాలంటే 'ఐఫోన్ ఉందా' అని అడుగుతున్నారు. 'ఏం చెప్తామన్నా.. మాపైన కూడా నిఘా మొదలైంది. ఇదేం పద్ధతి?' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఎవరితోనైనా మాట్లాడాలంటే ఐఫోన్‌లోని ఫేస్‌టైమ్ యాప్ ద్వారా మాట్లాడాల్సి వస్తున్నది. అది కూడా 'నిఘా' వర్గాలు తెలుసుకోవచ్చుగానీ, కొంతలో కొంత సేఫ్‌గా ఉంటదని వాడుతున్నం. ఏదో మాట్లాడింద్రని అంటున్నరు.. ఏం మాట్లాడినమో తెలుస్తలేదని అంటున్నరు. ఇదేదో మంచిగనే ఉన్నదని ఫేస్‌టైమ్‌లోనే మాట్లాడుకుంటున్నం' అని వారు చెప్తున్నారు. సిగ్నల్, వాట్సాప్ యాప్‌లపైనా నిఘా పెట్టి మనం ఎవరెవరితో మాట్లాడుతున్నామో ఆరా తీస్తున్నారని వాపోతున్నారు. 'అన్నా.. మొన్న నువ్వు ఫలానా ఆయనతో ఇట్ల అన్నవంట.. అది అట్ల కాదు' అని ఒక నేతను ఉద్దేశించి ముఖ్యనేత ఒకరు వ్యాఖ్యానించినట్టు తెలిసింది. తాను మాట్లాడిన విషయం తనకు, ఎదుటివ్యక్తికి తప్ప మరొకరికి తెలియదని, అలాంటిది ఇట్లా అనడం దేనికి సంకేతమని ఆ నేత వాపోతున్నాడు. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న ఓ నిఘా అధికారి దృష్టికి కూడా తీసుకెళ్లగా.. ఆయన ఒక నవ్వు నవ్వి.. 'అది నా డ్యూటీయే కదన్నా. మీకు తెలియనది కాదుకదా' అని అన్నట్టు తెలిసింది.

### ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థ

రాష్ట్ర నిఘా అధికారులకు ఇప్పుడు ఢిల్లీలో చేతినిండా పని దొరికింది. పార్టీ అధిష్ఠానం వద్దకు ఎవరెవరు వెళ్తున్నారు.. ఎవరెవరు ఎవరిని కలుస్తున్నారనే దానిపై ఎక్కువ దృష్టిపెడుతున్నట్టు తెలిసింది. ఇటీవల ఒక కీలక మంత్రి ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆయన అధిష్ఠానానికి నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా అధిష్ఠానం పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డిలకు సంబంధించిన నామినేటెడ్ పదవులను ఆపేసింది. ఈ విషయం నిఘా వర్గాల ద్వారా ముందే పసిగట్టిన ముఖ్యనేత హడావుడిగా ఢిల్లీకి వెళ్లి తన వాదన వినిపించే ప్రయత్నం చేశారు. అధిష్ఠానం తనకు ఇలాంటి విషయంలో సహకరించాలని, అయితేనే పార్టీని బలోపేతం చేయగలనని ఆయన చెప్పినట్టు తెలిసింది. ఢిల్లీ పెద్దల్లో కీలకమైన కేసీ వేణుగోపాల్‌ను కలిసి తన పరువుపోతున్నదని కూడా అన్నట్టు సమాచారం. అయితే, అధిష్ఠానం ఆ ముఖ్యనేతను పట్టించుకోలేదు.

### నేతలకు కౌంటర్‌గా కథనాలు

ఫలానా నాయకుడు.. ఫలానా అంశంపై పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్తున్నాడంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందగానే.. తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై మీడియా, సోషల్ మీడియాలో సదరు ముఖ్యనేత కథనాలను రాయిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంలో పార్టీ నేతలు ఆయనపై గుర్రుగా ఉన్నారు. కొంతమంది పార్టీ నేతలకు వ్యతిరేకంగా గతంలోనూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించిన చరిత్ర ఆ ముఖ్యనేతకు ఉన్నది. తనను కాదని ఎవరైనా ఢిల్లీ పెద్దలను కలిసేందుకు ప్రయత్నిస్తే.. రెండు కండ్ల సిద్ధాంతంతో పనిచేసే ఓ మీడియా సంస్థకు చెందిన పత్రిక, టీవీ చానల్‌లో ఆ మంత్రి లేదా ఆ నేతకు వ్యతిరేకంగా కథనాలు వచ్చేస్తాయి. సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలవుతుంది. విషయం ఆ మంత్రి లేదా ఆ నేతకు అర్థమయ్యేలా చేస్తారు. ఒకరిద్దరు కీలక మంత్రులు ఈ విషయాన్ని కూడా పార్టీ అధిష్ఠానం వద్దకు తీసుకెళ్లారని, తమపై వస్తున్న పత్రికల కథనాలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌పై వారు తమ నిరసన తెలిపారని

## ఎల్లుండి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు

## 50 లక్షల సభ్యత్వాలు టార్గెట్



బీజేపీ జాతీయ నాయకత్వం సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో 50 లక్షల సభ్యత్వాలను టార్గెట్‌గా పెట్టుకుంది.సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఈ నెల 8వ తేదీన శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 2 నుంచే మెంబర్‌షిప్ డ్రైవ్‌ను చేపట్టాల్సి ఉండగా, రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర నాయకత్వం వాయిదా వేసింది. తొలిరోజు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ఆఫీసులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభిస్తారు. 9, 10 తేదీల్లో అన్ని జిల్లాకేంద్రాల్లో మొదలుపెట్టనున్నారు. ఈ నెల 11 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా మెంబర్‌షిప్ డ్రైవ్ కొనసాగనుంది. ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యత్వాలను లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే చేపట్టనుంది. ఈ నెల 25న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై రాష్ట్ర నాయకత్వం సమీక్ష నిర్వహించనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించనుంది. క్రియాశీల సభ్యత్వంలో మొత్తం 50 వేల సభ్యత్వాలను చేపట్టాలని పార్టీ టార్గెట్‌గా పెట్టుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 15 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. సభ్యత్వ నమోదుకు మొత్తం 7 వేల శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పార్టీ వెల్లడించింది. సభ్యత్వ నమోదుపై పార్టీ రాష్ట్ర ఆఫీసులో రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సహ ఇన్‌చార్జి చంద్రశేఖర్ తివారీ జిల్లా అధ్యక్షులు, మెంబర్‌షిప్ ప్రభారీలు, మెంబర్‌షిప్ స్టేట్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్


## అయినా వరద పరిస్థితిపై వరుసగా సమీక్షలు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ ఆయన గురువారం ఉదయం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ వైద్యుల సూచనలు తీసుకొంటున్నారు. పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు.ఈ చిన్నారిని గుర్తు పట్టారా? క్రేజీ హీరోయిన్ కమ్ కిక్ బాక్సంఅంతకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం భారీగా విరాళం ప్రకటించారు పవన్ కల్యాణ్. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు రూ. కోటి చొప్పున సీఎం వరద సహాయనిధికి విరాళం అందజేసిన పవన్ కల్యాణ్.. ఏపీలో వరద ప్రభావిత పంచాయతీలకు రూ. లక్ష చొప్పున ఇస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 400 పంచాయతీలకు లక్ష చొప్పున (మొత్తం రూ. 4 కోట్లు) తానే స్వయంగా విరాళం పంపిస్తానని మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. మొత్తమ్మీద రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం వ్యక్తిగతంగా 6 కోట్ల విరాళం అందజేశారు పవన్ కల్యాణ్.అస్వస్థతతోనే అధికారులతో

## ఏపీని ముంచెత్తిన వరదలు..

## 33 మంది మృత్యువాత! ఎటు చూసినా కల్లోలమే



తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో హృదయవిదరక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాలు వరదల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 33 మంది మృతి చెందారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 25 మంది మృతి చెందగా.. ఇద్దరు వరద నీటిలో గల్లంతయ్యారు. ఇక గుంటూరు జిల్లాలో 7 మంది మృతి చెందగా.. పల్నాడు జిల్లాలో ఒకరు మృత్యువాత పడ్డారు. లక్షల ఎకరాల్లో పంటలు వరద నీళ్లపాలైంది. రాష్ట్రంలో దాదాపు 1,69,370 ఎకరాల్లో పంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన వన పంటలకు నష్టం వాటిల్లింది.రాష్ట్రంలో 2లక్షల34 వేల మంది రైతులు నష్టపోయారు. మరోవైపు ఫౌల్ట్రీ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. రాష్ట్రంలో పలు చోట్లు దాదాపు 60 వేల కోళ్లు మృతి చెందాయి. 275 పశువులు వరద నీళ్ల ధాటికి మరణించాయి. వరదల వలన 22 సబ్ రైల్వే స్టేషన్‌ల దెబ్బతిన్నాయి. 3,973 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయి. పలు జిల్లాల్లోని 78 చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయి. వర్షం వరదల వలన 6,44,536 మంది నష్టపోయారు. 214 రిలీఫ్ క్యాంపుల్లో ప్రస్తుతం 45,369 మంది ఆశ్రయం పొందుతున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ టీంలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం అందించేందుకు 6 హెలికాప్టర్లు పని చేస్తున్నాయి. 228 బోట్లను సిద్ధం చేశారు. 317 గజ ఈతగాళ్లను రంగంలో దింపారు. కృష్ణా నదికి లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినట్లు.. తాజా అప్‌డేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.మరో అల్పపీడనం.. ఆ ప్రాంతాల్లో భారీ వర్షాలుపశ్చిమ, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉండడంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాగల 24 గంటల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అల్లూరి, పార్వతీపురం, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ ఎలెర్ట్‌ను జారీ చేసింది. తీరం వెంబడి 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది.

# జగన్‌కు ప్రాణహాని నిజమే

### అందుకే ఆయనకు జెడ్ ప్లస్ భద్రత

### హైకోర్టుకు సెక్యూరిటీ రివ్యూ కమిటీ నివేదిక

మాజీ సీఎం, ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉందని స్టేట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ అంగీకరించింది.అందుకే జెడ్ ప్లస్ భద్రతను కొనసాగించాలని సిఫారసు చేసినట్టు తెలిపింది.2014 లో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎం పదవి నుంచి తప్పుకున్నాక ఆయనకు వై క్యాటగిరీ భద్రత ఉన్నదని హైకోర్టుకు వివరించింది. ఎమ్మెల్యేగా జగన్ 1o1 భద్రతకే అర్హులని ఎస్ఆర్సీ తేల్చింది. తన భద్రతను తగ్గించేశారని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందున్న తన భద్రతను కొనసాగించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనికి కౌంటర్ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రాష్ట్రస్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీని గతంలో ఆదేశించింది. ఈ మేరకు ఎస్ఆర్సీ తరపున ఐఎస్‌డబ్ల్యూ డీఐజీ, ఎస్పీఎస్ నచికేత్ విశ్వనాథ్ కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 13కు వాయిదా వేసింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com